ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటా

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



బీఆర్ఎ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

అల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. బీఆర్‌యస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని.. వారే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు రోజాదేవి రంగారావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు



పీజేఆర్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్న జగదీశ్వర్‌గౌడ్

అల్విన్‌కాలనీ: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని.. ఆరు గ్యారంటీలు ప్రతి కుటుంబానికి అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం అల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ బస్తీలో ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేసి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భానుప్రసాద్, సీనియర్ నాయకులు సాంబశివరావు, డివిజన్ అధ్యక్షుడు మారెల్ల శ్రీనివాస్, గోపాల్, ప్రభాకర్, శశి, రవి, సంగమేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు నివాళులు



కేపీహెచ్‌బీ బస్‌స్టాప్‌లో వంగవీటి రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పోరాటానికై తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు, విజయవాడ తూర్పు మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా వర్ధంతి కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్మికులకు అండగా బీఆర్ఎస్‌కేవీ



రామస్వామి కుటుంబ సభ్యులకు గ్రాట్యుటీని ఇప్పించిన కార్మిక నేత రవిసింగ్

బాలానగర్: బాలానగర్ డివిజన్‌లోని శ్రీ బాలాజీ ఆటో జిరాక్స్ సెంటర్‌లో పనిచేస్తూ రామస్వామి అనే వ్యక్తి ఆరోగ్య పరిస్థితి వల్ల యజమానికి చెప్పి పని మానివేశాడు. రామస్వామి 25సంవత్సరాలు నుంచి పనిచేస్తు గ్రాట్యుటీ ఇవ్వాలని ఎన్నిసార్లు యజమానిని కోరినా ఇవ్వకపోవడంతో ఎవరికీ చెప్పుకుంటావో అని బెదిరించి పంపివేశాడు. దీంతో రామస్వామి బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్‌ను కలుసుకొని తన గోడు చెప్పుకున్నాడు. దీంతో వెంటనే స్పందించిన ఆయన షాపు యజమానితో పలుమార్లు చర్చించి రామస్వామికి రావాల్సిన 1 లక్ష 30 వేల రూపాయలను ఇప్పించారు. ఈ సందర్భంగా రామస్వామి రవిసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచారి, మనోజ్‌కుమార్, అనిల్, సుదర్శన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

గోసంతతిని అభివృద్ధి చేయాలి

పటాన్‌చెరు: గోసంతతిని అభివృద్ధి చేసి గోవు ద్వారా కలిగే లాభాలను సద్వినియోగం చేసుకోవాలని గోశాల చైర్మన్ సోహన్‌లాల్ దయిమా పేర్కొన్నారు. బీరంగూడ భ్రమరాంబమల్లికార్జున స్వామి గోశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రత్యేక గోపూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవు ఉన్న పరిసరాలు రోగ నిరోధక ప్రాంతాలుగా ఉంటాయన్నారు. ఆవుపాలు తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో కొంతమంది రైతులు గోఆధారిత వ్యవసాయానికి మక్కువ చూపుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ పురపాలక అధ్యక్షుడు పాండురంగారెడ్డి, వార్డు సభ్యుడు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎడ్ల రమేష్ ,నాయకులు లింగంగౌడ్, భాస్కర్‌రెడ్డి, రుష్యంత్‌రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు విఠల్, భూపాల్‌రెడ్డి, సుఖదేవ్ జోషి, రాజేందర్ తివారి, తిరుమలరెడ్డి లక్ష్మణ్, జయకృష్ణారెడ్డి ఉన్నారు.

గోపన్‌పల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఎన్నికల సమయంలో గుట్ట చుట్టూ ఉన్న స్థలం కబ్జా

గచ్చిబౌలి: అక్కడ గజం విలువ లక్షకు పైనే ఉంటుంది. రూ.30 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రి నిర్మాణాలు వెలిశాయి. ఎన్నికల వేళ ఎవరూ పట్టించుకోరనే ధీమాతో కొందరు యధేచ్ఛగా స్థలాలను కబ్జా చేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు మంగళవారం ప్రభుత్వ స్థలంలో వెలసిన నిర్మాణాలను కూల్చివేశారు. గోపన్‌పల్లిలో సర్వే నెంబర్ 34లో ఉన్న గుట్ట కబ్జాదారులకు వరంగా మారింది. స్మశానవాటిక సమీపంలో వెయ్యి గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు.ఈ గదులను రెవెన్యూ సిబ్బంది జేసీబీతో కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ రాము హెచ్చరించారు.



ప్రేమ్‌నగర్ బస్తీలో అంతర్గత రోడ్ల దుస్థితి



ఎత్తుపల్లాలుగా ఉన్న రోడ్డు

అధ్వాన రోడ్లు.. రాకపోకలు ఎలా..?

- ప్రేమ్‌నగర్ బస్తీ రోడ్లు గుంతలమయం
- రోడ్లపై మురుగునీరు



రోడ్లపై మురుగు

హఫీజ్‌పేట్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ బస్తీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. కనీసం రాకపోకలకు వీలు లేకుండా ఉన్నాయి. బస్తీలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించడం లేదు. ఇక్కడ ప్రధానరోడ్లు తప్ప అంతర్గత రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయి. కొన్ని రోడ్లు మట్టికుప్పలతో ఎత్తు పల్లాలుగా మారాయి. మరోచోట డ్రైనేజీ నీరు చేరి నడవడానికి వీలు లేకుండా ఉండడంతో రోడ్డుపై నడవాలంటే స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమలు ప్రబలాయి. డివిజన్ పరిధిలో అధిక జనాభా నివాసముండే బస్తీలు ఇవేనని కనీస వసతులపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

సమస్యలు ఇవే..

- ప్రేమ్‌నగర్ బస్తీలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి.
- డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రావడంతో రోడ్డు గుంతలమయంగా మారింది.
- రోడ్లపై పేరుకుపోతున్న మురుగుతో దోమలు ప్రబలి విష జ్వరాలు వస్తున్నాయి
- హఫీజ్‌పేట్ రైల్వేట్రాక్ పక్కన రాత్రి సమయంలో ఆకతాయిలు గంజాయి, మద్యం తాగి స్థానికులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు.
- బస్తీలలో ప్రతి ఇంటికి శాశ్వత ఇంటి నంబర్ కేటాయించాలి
- వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయాలలో ఇబ్బందులు పడుతున్నామని, రైల్వే ట్రాక్ సమీపంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

రోడ్లు వేయాలి



ప్రేమ్‌నగర్ బస్తీలోని అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక నిధులతో సీసీ రోడ్ల పనులు చేపట్టాలి. పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్‌ను కూడా నిర్మించాలి.

– పార్థసారధి, ప్రేమ్‌నగర్‌వాసి

బస్తీలో పోలీసు నిఘా పెంచాలి



ప్రేమ్‌నగర్ బస్తీలో ఆకతాయిలతో ఇబ్బందులు పడుతున్నాం. హఫీజ్‌పేట్ రైల్వే ట్రాక్ దగ్గర ఉన్న బస్తీ ప్రాంతంలో రాత్రి సమయాలలో కొంతమంది యువకులు మద్యం, గంజాయి తాగి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కార్డన్ సెర్చ్‌లో కూడా మా సమస్యలను వివరించాం. ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో బాటు పోలీసులు బస్తీలో నిఘా పెంచాలి.

–సూరిబాబు, ప్రేమ్‌నగర్

సమీక్ష సమావేశం



ఆంజనేయనగర్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న పన్నాల హరీష్‌రెడ్డి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయనగర్ కాలనీలో విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

మహాపడిపూజ



పడిపూజలో పాల్గొన్న పన్నాల హరీష్‌రెడ్డి తదితరులు

కూకట్‌పల్లి: సుభాష్‌నగర్ బీజేపీ అధ్యక్షుడు కంది శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్పస్వామి మహా పడిపూజలో మంగళవారం మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయస్వామికి పూజలు



సాయినగర్‌లో శ్రీసాయి నాగేంద్ర ఆలయంలో శ్రీదత్తాత్రేయుడు

బాలానగర్: బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో శ్రీసాయి నాగేంద్ర ఆలయంలో మంగళవారం ఘనంగా దత్తాత్రేయ పూజలు నిర్వహించారు. అభిషేకాలు, పూజలు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబటి సునీల్‌కుమార్ గుప్తా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు గడ్డమీద బాల్‌రాజ్, వెంకట్రామిరెడ్డి

కూకట్‌పల్లి: టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజ్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మెజార్టీ కార్యవర్గ సభ్యుల ఆమోదం మేరకు జర్నలిస్టుల సంక్షేమంతో పాటు యూనియన్‌ను సంస్థాగతంలో బలోపేతం చేసేందుకు జిల్లాలోని జర్నలిస్టులందరికి వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పలు తీర్మానాలు చేశారు.

◆ ఈ సందర్భంగా బాలరాజ్‌గౌడ్, వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ.. జర్నలిస్టులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుందరికీ తెల్ల రేషన్‌కార్డులను మంజూరు చేయించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చేందుకు వెంటనే కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

◆ జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నియోజకవర్గాల వారీగా త్వరలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే మార్గాలపై చర్చించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హోంహెల్త్ ఎయిడ్ కోర్సు ప్రారంభం

అల్విన్‌కాలనీ: రాందేవ్‌రావ్ ఆస్పత్రిలో హెల్త్ కేర్ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. తొమ్మిది వారాలు నిర్వహించే హోమ్ హెల్త్ ఎయిడ్ కోర్సుకు 10వ తరగతి చదివిన వారు అర్హులు అని తెలిపారు. 40 సంవత్సరాలలోపు వారు అర్హులు. తరగతులు జనవరి 1వ తేదీ నుంచి మొదటి బ్యాచ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రి, కుముదిని దేవి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సెల్ నం.99897 00665లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా దత్త జయంతి

రాయదుర్గం: దత్త జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అలంకారం చేశారు. అలాగే టెలికామ్‌నగర్‌లోని సాయి దత్త గణపతి ఆలయంలో కాకడ హారతితో వేడుకలను ప్రారంభించారు. అనంతరం షిర్డీ సాయిబాబా, వినాయకుడు, దత్తాత్రేయ స్వామి వార్లకు పంచామృతాభిషేకం చేశారు. అనంతరం అనఘాదేవి వ్రతం, సాయి సచ్చరిత్ర పారాయణం చేశారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం దత్తాత్రేయ స్వామి పల్లకిసేవ, రాత్రి ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

బీహెచ్‌ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీలో..

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి బీహెచ్‌ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సింధు ఆదర్శ్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు.

జేపీఎన్‌నగర్ కాలనీలో..

మియాపూర్ : మియాపూర్‌లోని జేపీఎన్‌నగర్ కాలనీ సాయిబాబా ఆలయంలో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వీరేందర్‌గౌడ్, సాంబశివరావు, దినేష్, రవీందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్వర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు



జగదీశ్వర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన సింధం శ్రీకాంత్, తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన జగదీశ్వర్‌గౌడ్‌ను నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనను మంగళవారం సింధం శ్రీకాంత్‌తో పాటు పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్వర్‌గౌడ్ నాయకత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, సదా మహేష్, నర్సింగరావు, రాము, రషీద్, ఆంజనేయులు, మహేష్‌గౌడ్, రాజిరెడ్డి, సుందరం, స్వామి పాల్గొన్నారు.

వెంకట్రావునగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

కూకట్‌పల్లి: వెంకట్రావునగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా ఎస్. భూపతిరావు, ఉపాధ్యక్షులుగా కె. అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె. దశరథ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కె. మధుకర్, కోశాధికారిగా కె. ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా కల్లు రవీందర్‌రెడ్డి, పగిడిపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మండల పూజ



భరత్‌నగర్‌లో జరిగిన పూజలో పాల్గొన్న కుసుమకుమార్, సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి

కూకట్‌పల్లి: భరత్‌నగర్‌కాలనీ సాయి అయ్యప్ప దేవాలయంలో మండల పూజ భక్తిశ్రద్ధలతో జరుగుతోంది. ఈ కార్యక్రమానికి మంగళవారం ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం , భానుప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మురళీకృష్ణా, తూము మనోజ్‌కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, నాగిరెడ్డి గురుస్వామి, రామకృష్ణ స్వామి,నరేందర్ స్వామి, సత్తయ్య స్వామి, బాలు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస స్వామి, గణపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

అన్నసమారాధన



అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు, బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతరావు సౌజన్యంతో ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో అయ్యప్పస్వామి భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి మధ్యాహ్న పూజ, ఆరగింపు విశేషంగా నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాకయ్య, రాము, సంతోష్, మురళీకృష్ణ, సూరిబాబు, ప్రేమ్‌కుమార్, అర్జున్, యాదగిరి, సులోచన, లహరి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో వినోద్ కుమార్‌గౌడ్ పర్యవేక్షణలో బాలాజీనగర్ డివిజన్‌లో వాజ్‌పాయి జయంతి వేడుకలు నిర్వహించారు.

ఆర్థిక సాయం



విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

అల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయ కాలనీకు చెందిన లక్ష్మీదుర్గ అనే విద్యార్థిని ఆర్థికంగా ఇబ్బంది పడుతూ కళాశాల ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మంగళవారం షిరిడీ సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్ష్మీదుర్గకు రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరావు, వరలక్ష్మి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్, సఫ్దార్‌నగర్‌లలో మంగళవారం కార్పొరేటర్ సబిహా బేగం పర్యటించారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రూ.50లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు.

శుభాకాంక్షలు



ఇటీవల జరిగిన ఎన్నికల్లో మూడోసారి భారీ మెజార్టీతో గెలిచిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మంగళవారం టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. – కూకట్‌పల్లి